ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 21.03.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో గతంలో ఎన్నడూ లేనంత మెజారిటిని దేశ ప్రజలు ఎన్ డీఏకు కట్టబెట్టబోతున్నారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు.
2. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్ధిక సహాయం అందజేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హామీ ఇచ్చారు.
3. సుప్రీంకోర్టులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రారంభించారు.
4. వచ్చే జూలై 7న జరగవలసిన నీట్ పీజీ పరీక్షను జూన్ 23కు మార్చారు.

……………………………………………………………………

**TELANGANA-CROP DAMAGE**

అకాల వర్షాలు వడగళ్ళ వల్ల పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు భరోసా ఇచ్చారు. దాదాపు 10 జిల్లాల్లో పంట నష్టం జరిగిందని ఖమ్మం జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని ఆయన తెలిపారు. పంటలకు జరిగిన నష్టంపై అంచనాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ విమర్శల్ని ఖండిస్తూ రైతులకు సహాయం అందించే విషయంలో ప్రభుత్వం చిత్త శుద్దితో ఉందని స్పష్టం చేశారు. కాగా పంట నష్టం వివరాలను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, నివేదిక అందిన తర్వాత ప్రభుత్వం రైతులకు

తప్పనిసరిగా సహాయం చేస్తుందని తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడు జి. చిన్నారెడ్డి తెలిపారు.

**NSD**

## SC - ACCESSIBILITY HELP DESK

సుప్రీంకోర్టులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రారంభించారు. జస్టిస్ రవీంద్ర భట్ నేతృత్వంలోని కమిటీ అందజేసిన నివేదికను అనుసరించి ఈ విభాగాన్ని ప్రారంభించినట్లు చంద్రచూడ్ ఈ సందర్భంగా తెలిపారు. వయోధికులు, గర్భిణీ స్త్రీలు వంటి ప్రత్యేక అవసరాలున్న ప్రజలందరికి సుప్రీంకోర్టులో కావల్సిన సహకారం కోసం ఈ విభాగాన్ని ఏర్పాటు చేయాలని కమిటీ సూచనలు చేసినట్లు ఆయన వివరించారు.

**NSD**

**కిషన్**

దేశంలో గతంలో ఎన్నడూ లేని మెజారిటీని దేశ ప్రజలు NDA కు కట్టబెట్టబోతున్నారని బీజీపీ రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశంలో సుస్థిర ప్రభుత్వ ఏర్పాటుకు, శాంతి భద్రతల పరిరక్షణకు నరేంద్రమోదీ నాయకత్వం మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం రావలసి ఉందని ఆయన ఈ రోజు హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని చెప్పారు. ప్రస్తుతం లోక్ సభలో బీజేపీకి 302 స్థానాలు ఉన్నాయని, వాటిని 370కి పెంచేందుకు కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. 140 కోట్ల ప్రజల సంక్షేమం కోసం నరేంద్రమోదీ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని అన్నారు.
పీఎన్

**బీఆర్ఎస్-నిరంజన్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వందరోజుల్లో 16 వేల 400 కోట్ల రూపాయలు అప్పు చేసింది తప్ప ప్రజాసంక్షేమానికి చేసింది ఏమీ లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి

నిరంజన్ రెడ్డి ఆరోపించారు.గత ప్రభుత్వం అప్పులు చేసిందనివిమర్శించిన వారు, రాష్ట్ర అవసరాల కోసం అది తప్పదనే విషయాన్నే కాంగ్రెస్ నాయకులు గుర్తిస్తే మంచిదని ఆయన హైదరాబాద్ లో అన్నారు. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులకు ఎకరానికి పది వేల రూపాయలు పరిహారంగా ఇవ్వాలన ఆయన డిమాండ్ చేశారు. ....డెస్క్

**పార్కింగ్-జీహెచ్ఎంసీ**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో వాహనాల పార్కింగ్ సమస్య నివారణకు సమగ్ర విధానం రూపొందించాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. వాణిజ్య సముదాయాల వద్ద పార్కింగ్ సౌకర్యం తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. .........డెస్క్

**ఆర్బీఐ..బ్యాంకులు**

ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ఈనెల 31న అన్ని బ్యాంకులను తెరిచి ఉంచాలని రిజర్వ్ బ్యాంక్ సూచించింది.ఆర్థిక సంవత్సర ముగింపు రోజు కావడంతో ప్రభుత్వ లావాదేవీల కోసం బ్యాంకులు తెరిచి ఉంచాలన్న కేంద్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆర్ బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్ఎస్డీ

**నీట్ ...పీజీ**

వచ్చే జులై 7వ తేదీ జరగవలసిన వైద్య విద్య ప్రవేశ పరీక్ష నీట్ పీజీ-2024నుజాతీయ వైద్య కమిషన్ జూన్ 23కు మార్చింది. మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ, డైరెక్టరేట్ జనరల్ ఫర్ హెల్త్ సైన్సెస్, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఫర్ మెడికల్ సైన్సెస్‌లతో ఎన్ఎంసీకి చెందిన పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్టు నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. తాజా సవరణల ప్రకారం, పరీక్ష ఫలితాలను జులై 15న ప్రకటిస్తారు. ప్రవేశాల కోసం ఆగస్టు 5 నుంచి అక్టోబరు 15 వరకూ కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. నీట్ పీజీ-2024 అర్హతకు ప్రకటించిన కటాఫ్ తేదీని ఆగస్టు 15, 2024గానే ఉంచినట్లు ఎన్ఎంసీ తెలిపింది. సెప్టెంబరు 16 నుంచి

తరగతులు ప్రారంభమవుతాయి. వైద్య పీజీ విద్యలో చేరేందుకు అక్టోబరు 21 చివరి తేదీ. ....ఎన్ఎస్ డీ

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

నిర్మల్ జిల్లాలో గ్రామీణ పేదరకి నిర్మూలన కార్యక్రమం (సెర్ప్) కింద 203 యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ చెప్పారు. నిర్ణీత తేమ శాతం వచ్చిన తర్వాతే రైతులకు ధాన్యం బస్తాలు పంపిణీ చేయాలని నిన్నటి సమీక్ష సమావేశంలో చెప్పారు. ఆయా కేంద్రాల వద్ద వరి ధరలు, ఇతర సమాచరం తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పీటీసీ...నిర్మల్

**పంట నష్టాలు**

రాష్ట్రంలో ఇటీవలి అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను నేటి నుంచి సేకరిస్తున్నామని, నివేదిక అందిన వెంటనే బాధిత రైతుల అందరిని ఆదుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. రైతులను ఆదుకునే విషయం తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు అనుచిత విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఆ ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను పట్టించుకోలేదని, ఎన్నికల సంవత్సరంలో మాత్రం ఎకరానికి 10 వేల రూపాయలు పరిహారం ప్రకటించి, కేవలం 150 కోట్ల రూపాయలు విడుదత చేసిందని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. .......... డెస్క్

**కేంద్రం ..వృద్ధాశ్రమాలు**

ప్రభుత్వ,ప్రైవేట్ వృద్ధాశ్రమాలన్నటిని జియోట్యాగ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రజారవాణా, కనీస మౌలిక సదుపాయాలు ఉన్న ప్రాంతాలలోనే వృద్ధాశ్రమాలను ఏర్పాటు

చేయాలని, అక్కడి వృద్ధులకు నిరంతరం వైద్యపరీక్షలు చేయించాలని సూచించింది. కనీస సదుపాయాలు లేకుండా ఆదాయమే లక్ష్యంగా నిర్వహించే ఆశ్రమాలను నియంత్రించాలని నిర్ణయించింది. ప్రభుత్వ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రుసుం వసూలు చేసే సంస్థలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. .........డెస్క్

**హోర్డింగులు-ఈసీ**

ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో అనుమతి లేని రాజకీయహోర్డింగ్ లను తొలగించాలని ఎన్నిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఈ నెల 16న ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినట్లయిందని, అయినప్పటికీ పలుచోట్ల రాజకీయహోర్డింగ్ లు ఉన్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని కమిషన్ తెలిపింది. వాటి తొలగింపుపై సత్వర చర్యలు తీసుకొని, నివేదికలు అందచేయాలని కోరింది. ఆ మేరకు కేంద్ర కాబినెట్ కార్యదర్శి, అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు లేఖలు రాసింది. ............డెస్క్

**ఓటుహక్కు**

జరిగే లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన వారు వచ్చే నెల 15వ తేదీ లోగా ఓటరుగా పేరు నమోదు చేసుకోవచ్చని ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో, లేదో చూసుకొని లేకపోతే నమోదు పేరు నమోదు చేసుకోవాలని ఖమ్మంలో ఈ ఉదయం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో చెప్పారు. ఓటర్ పేరు నమోదు చేసుకునేందుకు అవసరమైన ఫారం-8 ద్వారా ఆన్లైన్లో కానీ నేరుగా నియోజకవర్గ ఎన్నికల అధికారి వద్ద కానీ నమోదు చేసుకోవచ్చు

కాగా, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో, పార్లమెంట్ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఓటుపై చైతన్య

కార్యక్రమం నిర్వహించారు. మణుగూరు డిగ్రీ కాలేజి విద్యార్థులు, వివిధ శాఖల ఉద్యో గులు పాల్గొన్న ర్యాలీని ఆయన ప్రారంభించారు. పీటీసీ....ఖమ్మం

**కిషన్ రెడ్డి**

G కిషన్ రెడ్డి హైదరాబాద్ లోని బాగ్ అంబర్పేట్ డివిజన్ లో పలు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కేంద్రంలో ఇప్పటికే ఏర్పడిన NDA కూటమిలో 14 పార్టీలున్నాయనీ, నిన్న తమిళనాడులో మరికొన్ని ప్రాంతీయ పార్టీలను కూటమిలోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు.

---------MSL

**ఎన్నికల నిబంధనలు-జనగామ**

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. డబ్బు, మద్యం అక్రమంగా తరలిస్తున్నట్లు, పంపిణీ అవుతున్నట్లు నిర్ధారించుకున్న తర్వాతనే ఎఫ్.ఐ.ఆర్.లో నమోదు చేయాలని చేయాలన్నారు. పీటీసీ...జనగామ.

**స్కూళ్లో ప్రవేశాలు**

కామారెడ్డిలోని తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం రిజిస్ట్రేషన్ గడువును ఈనెల 31వ తేదీ వరకు గడువు పొడిగించారు. tmreis telangana.cgg.gov.in వెబ్ సైట్ లో నమోదు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ ప్రణీత ఒక ప్రకటలను తెలిపారు.

పీటీసీ...కామారెడ్డి

**నగదు స్వాధీనం**

వనపర్తి జిల్లాలోని పలు ప్రాంతాల్లో గత రాత్రి జరిపిన తనిఖీల్లో లెక్క తెలియని సుమారు 5 లక్షల 37 వేల రూపాయలు పట్టుబడినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల నియమావళి నేపథ్యంలో పానుగల్, పెబ్బేరు, అమరచింత, ఖిల్లాఘనపురం, గోపాల్పేట, శ్రీరంగాపురం, వీపనగండ్ల పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో 36 లీటర్ల మద్యం పట్టబడిందని వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయాధికారులు వెల్లడించారు.

పీటీసీ...వనపర్తి .

**ఎన్నికల కోడ్ – వరంగల్**

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడంతో వరంగల్ జిల్లా వ్యాప్తంగా 24 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద స్టాటిక్ సర్వైలైన్స్ బృందాలు, సిఆర్ పిఎస్ కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, రెవిన్యూ అధికారులు తనిఖీలలో పాల్గొంటున్నారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకిండ, జనగామ జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝూ చర్యలు చేపట్టారు.

పిటిసి...... వరంగల్

**నగదు స్వాధీనం**

రాజన్న సిరిసిల్లా జిల్లా, తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్ల చెక్ పోస్ట్ వద్ద పోలీసులు గత రాత్రి 80 వేల 400 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.

పిటిసి......... రాజన్న సిరిసిల్లా